RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | శుక్రవారం | 19.07.2024

సంపుటి 328 | సంచిక 1 | పేజీలు : 02 | వెల : రూ.5



## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు సోకిన 'రోనా వైరస్'

**న్యూయార్క్ ప్రభాత సూర్యుడు** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కరోనా వైరస్ సోకింది. దగ్గు, జలబు, స్వల్ప అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు వైట్ హౌస్ ఓ ప్రకటనలో వెల్లడిరచింది. డెలావేర్ సముద్ర తీరంలోని తన ఇంట్లో చికిత్స తీసుకుంటున్నట్లు పేర్కొంది. బైడెన్‌కు పాక్స్‌లోవిడ యాంటి వైరస్ డ్రగ్ ఇచ్చినట్లు వివరించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం చేస్తుండగా లాస్ వేగాస్‌లో ఆయన వైరస్ బారిన పడ్డారని తెలిపింది. దగ్గు, జలబు ఉండడంతో కోవిడ్ పరీక్ష నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. ఇవాళ ఆయన యునిడోస్‌లో ప్రచారం ప్రసంగించాల్సి ఉండగా అర్థంతరంగా ఆ పర్యటనను నిలిపివేసి డెలావేర్ కు బయలుదేరారు.



# 11.50 లక్షల రైతుల ఖాతాల్లోని రుణమాఫీ నిధులు

- రైతు రుణమాఫీ నిధులు విడుదల
- సచివాలయం నుంచి రుణమాఫీ ప్రారంభం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సవాల్ విసిరిన వారి విజ్ఞతకే వదిలేశానన్న సీఎం

### ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నాం సీఎం రేవంత్ రెడ్డి

“ రైతు రుణమాఫీ విషయం లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు తెలంగాణ ఇస్తామని కరీంనగర్ గడ్డపై నుంచి సోనియాగాంధీ హామీనిచ్చా రని గుర్తు చేశారు. ఆ విధంగానే 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పా టు చేశారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. రాజకీయంగా నష్టం జరుగుతుందని తెలిసి కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా రని చెప్పారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు.




**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులను తెలంగాణ ప్రభుత్వం జమ చేసింది. గురువారం 11 లక్షల 50 వేల మంది రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదలయ్యాయి. మొత్తం రైతుల ఖాతాల్లోకి రూ. 6 వేల 98 కోట్ల నిధులు చేరాయి. ఇక రెండో విడతలో ఈ నెలాఖరులోపే రూ. లక్షన్నర రుణమాఫీ కానుంది. ఆగస్టు దాటక ముందే రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు రుణమాఫీకి మొత్తం రూ. 31 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సర్కార్ తెలిపింది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ఆదేశిం చింది.రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం రైతులతో వీడియో కాన్ఫరె న్స్ లో మాట్లాడారు. వారి ఇబ్బందులతో పాటు రుణమాఫీ నిధుల జమ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా సీఎం ప్రత్యేకంగా మాట్లాడారు. నా జీవితంలో ఈ రరోజు మరుపు రాని రోజు అని భావోదవేనికి గురయ్యారు.సచివాలయం నుంచి ప్రారంభించిన కార్యక్రమంలో నిధుల విడుదల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి రైతులతో విడియో కాన్ఫరెన్స్‌లో సరాదాగా ముచ్చటించారు.మాట ఇచ్చిన ఓరుగల్లులో నెలఖారులోసు కృతజ్ఞత సభ నిర్వహిస్తం. రుణ మాఫీతో రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు , కాంగ్రెస్ నాయకులు సంబరాలు పండుగల నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

రైతులను రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి

# మరోసారి మోసం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** రైతులకు రుణమాఫీ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. గురువారం ఆయన తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధులలోంచే రు. 7000 కోట్లు రుణమాఫీకి దారిమళ్లించారని మండిపడ్డారు. హక్కుగా రావాల్సిన రైతుబంధు డబ్బు నుండి కొంత మొత్తం విదిల్చి, రుణమాఫీ చేస్తున్నమని పోజులుకోడుతున్నారని దుయ్యబట్టారు. 40 లక్షల పైచిలుకు రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎట్లా ఎంపిక చేస్తారని అడిగారు. 2014, 2018లో కెసిఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హతనా? 2014 లోనే కెసిఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ. 16,144 కోట్లు వెచ్చించి సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూరిందని తెలియజేశారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ. 19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు రూ. 2 లక్షల వరకూ ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలని, అర్హులైన అందరు రైతులకూ రైతుబంధు విడుదల చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. లక్ష లోపు రుణ మాఫీలో అసలు వాస్తవాలు ఇలా ఉన్నాయని వివరించారు. లక్ష లోపు రుణాల మాఫీకి రూ. 19 వేల కోట్లు అవసరం కాగా రూ. 7 వేల కోట్ల లోపుకు ఎలా తగ్గిందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇచ్చిన రూ. 12 వేల కోట్లు పోగా మిగిలిన రూ. 7000 కోట్లు మాత్రమే ఇప్పుడు ఇస్తున్నారా! అని అడిగారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 2014, 2018 రెండుసార్లు ఒక లక్ష లోపు రుణ మాఫీ చేసిందని, 2014లో మొదటిసారి రూ. 1 లక్ష లోపు రుణ మాఫీ చేయడానికి అయిన సొమ్ము సీఎం రేవంత్ రెడ్డి మాటల్లో రూ. 16,000 కోట్లు అని, 2018 తరువాత లక్ష లోపు రుణ మాఫీ చేయడానికి కావాల్సిన నిధులు రూ.19,198 కోట్లు అవసరం అవుతాయని కేసీఆర్ ప్రభుత్వం అంచనా వేసిందని కెటిఆర్ చెప్పారు.కానీ కెసిఆర్ ప్రభుత్వం రూ. 12,000 కోట్లు రైతుల ఖాతాల్లో అప్పట్లో జమ చేసింది అని స్వయంగా రేవంత్ రెడ్డే స్వయంగా తన నోటితో చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు లక్ష లోపు రుణాలకు రూ. 7 వేల కోట్లు విడుదల చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, నిధులు ఇంతగా ఎందుకు తగ్గాయి అనేదానికి ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. అసలు వాస్తవం ఏంటంటే.. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించినట్లు లక్ష లోపు రుణాలు మాఫీ చేయడానికి రూ.19,198 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసిన దాంట్లో రైతుల ఖాతాలో వేసిన సొమ్ము రూ. 12 వేల కోట్లు పోగా మిగిలిన రూ. 7 వేల కోట్ల నిధులు ఇప్పుడు ఇస్తున్నట్లుగా కనిపిస్తుందని కెటిఆర్ చురకలంటించారు. రుణమాఫీ పొందే రైతుల సంఖ్య ఎందుకు తగ్గిందని అడిగారు.

## తెరుచుకున్న రత్న భాండాగారం

**భువనేశ్వర్ ప్రభాత సూర్యుడు** జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్ ను అధికారులు జూలై 19 గురువారం మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్నభాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి...ఈ ప్రక్రియ మొత్తం పూర్తైన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి. మొదటి చాంబర్లో...రెగ్యులర్ గా స్వామివారికి వినియోగించే నగలుంటాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామి వారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కించారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ లిస్టు ప్రిపేర్ చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని



చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. రీసెంట్ గా జరిగిన బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ తెరిచారు. 46 సంవత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభరణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు. లోపల గది తెరిచేందుకు ప్రయత్నించి ప్రయత్నించి చివరకు విరగ్గొట్టి లోనికి ప్రవేశించినట్లు సీఏవో మరోసారి గుర్తు చేశారు. అయితే ఆ రోజు సమయం సరిపోవకపోవడంతో ఆభరణాల తరలింపు ప్రక్రియ చేపట్టకుండా ఆపేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక...మరమ్మతుల కోసం భారత పురావస్తు శాఖకి అప్పగిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత.. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు.జగన్నాథుడి సంపద గురించి ఆలయంలో...జయవిజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండయాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొచ్చారని ఆ శాసనంలో ఉంది.

# యూపీలో ఘోర రైలు ప్రమాదం

**నలుగురు మృతి**

**లక్నో ప్రభాత సూర్యుడు** యూపీలోని గోండాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. గోండా రైల్వే స్టేషన్ సమీపంలో డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో చాలా మంది ప్రయాణికులు రైలులోనే చిక్కుకుపోయారు. ఈ రైలు ప్రమాదంలో 12 బోగీలు పక్కకు ఒరిగిపోయినట్లు తెలిసింది. సరిగ్గా గోండా ` మంకాపూర్ సెక్షన్ లో ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాద స్థలానికి చేరుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భారతీయ రైల్వే అధికారులు కూడా సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండా రైల్వే స్టేషన్ దగ్గర్లో మధ్యాహ్నం 2:35 గంటలకు చండీగఢ్ `దిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిందని రైల్వే శాఖ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. రైలు నంబరు 15904. ఈ ప్రమాదంలో ఎంతమంది గాయపడ్డారనే దానిపై ఇంకా సమాచారం లేదు. దిబ్రూగఢ్ ` చండీగఢ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనపై ఈశాన్య రైల్వే సీపీఆర్వో పంకజ్ సింగ్ మాట్లాడుతూ.. రైల్వే మెడికల్ వ్యాన్ సంఘటనా స్థలానికి చేరుకుందని తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించామని.. హెల్ప్‌లైన్ నంబర్లు జారీ చేశామని చెప్పారు. మధ్యాహ్నం 2.37 గంటలకు ఇది జరిగిందని.. ప్రాథమిక సమాచారం ప్రకారం, 4`5 కోచ్‌లు పట్టాలు తప్పాయని చెప్పారు.





## యూనిక్ ఐడీతో ఆరోగ్యశ్రీ కార్డులు

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** తెలంగాణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని యూనిక్ ఐడీతో ప్రభుత్వం కొత్త కార్డులు ఇవ్వనుంది. దీనినే హెల్త్ ప్రొఫైల్‌కు లింక్ చేసి, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏటా ఆరోగ్యశ్రీకి రూ.1,100 కోట్లు ఖర్చవుతుండగా అదనంగా రూ.400 కోట్లు పెరగొచ్చని అంచనా. కాగా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అందరికీ ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే.



## కుక్కల దాడులపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** తెలంగాణ చిన్నారులపై వీధికుక్కల దాడులను ప్రభుత్వం పట్టించు కోకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కుక్కల నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించింది. పరిష్కారాలతో రావాలంటూ విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. అటు జిహెచ్ఎంసి పరిధిలో 3.80 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యంకాదని పేర్కొంది.



## ఎయిమ్స్ లో కవితకు వైద్య పరీక్షలు

**న్యూఢిల్లీ ప్రభాత సూర్యుడు** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వైద్య పరీక్షలు చేయించాలని కోర్టు ఆదేశించింది. కవితకు అనారోగ్యంగా ఉండటంతో మంగళవారం ఢిల్లీలోని ధీన్ దయాల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత మళ్లీ జైలుకు తరలించారు. దీంతో కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## కలెక్టరేట్‌లో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** హైదరాబాద్ కలెక్టరేట్ లో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో హైదరాబాద్ కలెక్టరేట్ లో ప్రజా సేవ కేంద్రం ప్రారంభంఅయింది. ప్రజా సేవ కేంద్రం ప్రయోజనాలను మంత్రి పొన్నం ప్రభాకర్ కు హైదారాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివరించారు. ప్రజా సేవ కేంద్రంలో ప్రస్తుతం అమలవుతున్న గ్యారంటీ స్కీమ్స్ లో మహాలక్ష్మి పథకం ద్వారా అమలవుతున్న 500 కి గ్యాస్ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు వీటికి లింక్ అయి ఉండే మొబైల్ నెంబర్ సవరణలు ప్రజా సేవ కేంద్రంలో చేయనున్నట్లు వెల్లడించారు.



## రైతు సంక్షేమమే ధ్యేయంగా
# ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన

- మాట ఇచ్చినం..నిలబెట్టుకున్నాం
- రుణ మాఫీ చరిత్రాత్మక నిర్ణయం
- రైతు పక్షపాతి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దుద్దిల్ల శ్రీనుబాబు

**మంథని - ప్రభాత సూర్యుడు**



రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తున్నదని, ఇచ్చిన మాట నిలబెట్టుకుని రుణమాఫీ చేయడం చరిత్రాత్మక నిర్ణయం అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు అన్నారు. గురువారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రైతులందరితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుద్దిల్ల శ్రీను బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ప్రస్తుత ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి,తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా దుద్దిల్ల శ్రీధర్ బాబు ,ప్రస్తుత రాష్ట్ర సిఎం.పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభ లో రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు గురువారం మొదటగా లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు.భారతదేశంలోనే ఒకే సారి రుణమాఫీ చేయడం, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆనాడు మేనిఫెస్టో చైర్మన్ గా శ్రీధర్ బాబు ఉండి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రుణమాఫీ అంశాన్ని పొందుపరచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న కూడా ఇచ్చిన మాట కోసం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని రైతులు మా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. రైతే రాజు చేయలన్నదే మా లక్ష్యం అని అన్నారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత రైతులందరి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మాజీ ఎంపీపీ కొండా శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు బూడిద శంకర్,ఆకుల కిరణ్, గోటికార్ కిషన్ జీ, కుడుదుల వెంకన్న, తోకల మల్లేష్,ఎరుకల ప్రవీణ్, చంద్రు రాయమల్లు, పెరవేణ లింగయ్య యాదవ్, నాంపల్లి సతీష్, కేక్కర్ల సందీప్ గౌడ్, గుండా రాజు, సదానందం యాదవ్, ఆరెల్లి కిరణ్, సింగిల్ విండో డైరెక్టర్లు రావికంటి సతీష్, కొత్త శ్రీనివాస్ లతో పాటు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అక్షయ పాత్ర వద్దు

**- జాతీయ రహదారిపై మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన ర్యాలీ**

**అబ్దుల్లాపూర్ మెట్ ప్రభాత సూర్యుడు** మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్ర సంస్థకు అప్పజెప్పొద్దని అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు గత నాలుగు రోజులుగా చేస్తున్న దీక్షలో భాగంగా గురువారం విజయవాడ జాతీయ రహదారిపై ర్యాలీ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహా మాట్లాడుతూ..సకాలంలో కార్మికులు వంటలు చేసి పెడుతున్నా..నెలల తరబడి బిల్లులు రావడం లేదని, పెండింగ్లో ఉన్న రెండు వేలరూపాయల వేతనాలు, ఇతర బకాయిలు అలాగే ఉన్నాయని తెలిపారు. వంట సామగ్రి, వంట గదులు, గ్యాస్ వంటి సౌకర్యాలు లేకున్నా మధ్యాహ్న భోజన కార్మికులు పిల్లలకు సమయానికి భోజనాలను అందిస్తున్న కార్మికుల పొట్టకొట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్ర స్వత్చంద సంస్థకు అప్పగించి రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులను రోడ్డున పడేద్దామని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్షయ పాత్రను రద్దు చేసి, పెండింగ్ బిల్లులు చెల్లించేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు భాస్కర్, సిఐటియు నాయకులు, మండల సత్యనారాయణ, గుండె శివ కుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు, స్వరూప యాదమ్మ ,గీత ,లలిత, రుక్కు భాయ్, లక్ష్మమ్మ, నవనీత, జ్యోతి, అనిత , వెంకటమ్మ, బాలమ్మ, లావణ్య

## రైతు రుణ మాఫి ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలి



**సిద్దిపేట ప్రభాత సూర్యుడు** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతురూణమాఫీ ప్రక్రియ మొదటి విడతలో 1లక్ష రూపాయల లోపు లోన్ తీసుకున్న రైతు రూణాల మాఫి ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి బ్యాంకు అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో గల వివిద బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో 53,128 రైతుల ఖాతాల్లో 1లక్షరూపాయల రూణ మాఫీ అవుతుందని తెలిపారు. ఈ రుణమాఫీ 12122018 నుండి 9122023 మద్య కాలంలో తీసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుంది. రైతులు గాబారా పడకుండా ప్రతి మండల కేంద్రాలలో గ్రీవెన్స్ రిట్రెసల్ సెంటర్ ఏర్పాటు చెస్తున్నట్లు అందులో ఏఓ, ఏఈఓ లు సెంటర్ లలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివరాలను అందిస్తారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రేషన్ కార్డు కుటుంబంలో ఉన్న సభ్యుల గుర్తింపు కోరకు మాత్రమే. కాని రేషన్ కార్డు లేని ఈ రుణమాఫీ కి అర్హులైన రైతుల పాస్ బుక్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారి వివరాలను సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. రోజు వారిగా బ్యాంకు లో రూణాలు మాఫీ అయిన వివరాలను సేకరించి తనకు అందివ్వాలని ఎల్డిఎం కి తెలిపారు. బ్యాంకు ల వద్ద రైతులు ఆందోళనకు గురి కాకుండా క్రమశిక్షణ పాటించడం కోసం పోలిస్ బందోబస్తు మరియు పోలిస్ పికెటింగ్ ఏర్పాటు చెయ్యాలి. రైతులు సమ్యయనం పాటించీ ప్రతి బ్యాంకు అధికారులను కలిసి క్రాప్ లోన్ రిన్వెల్ చేసుకునేందుకు బ్యాంకు అధికారులకు సహకరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులకు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన జిల్లా అగ్రికల్చర్ అధికారి, ఎల్డీఎం అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందరూ అధికారుల సమన్వయం పాటించి లక్ష రైతు రుణమాఫీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఎఓ మహేష్, యుబిఐ, ఎపిజీవిబి ఆర్ ఎంలు వికాస్ ఉదయ్ కిరణ్, మెదక్ డిసిసిబి డిజిఎం విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా చేస్తా..కానీ... హరీష్ రావు కొత్త మెలిక

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చెప్పినట్లుగానే చేస్తే తాను రాజీనామా చేస్తానన్న సంచలన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్పందించారు. ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే రాజీనామా చేస్తానని ఛాలెంజ్‌పై సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ హడావుడి చేస్తోంది. దీనిపై హరీష్ ఓ ప్రకటన రూపంలో కౌంటర్ ఇచ్చారు.ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే హరీష్‌రావు రాజీనామా చేస్తానని ఛాలెంజ్ విసిరారని, ఆ సంగతేంటో ముందు చెప్పాలని సోషల్ మీడియాలో కాంగ్రెస్ హడావిడి చేస్తోంది.రైతు రుణమాఫీని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటోందని, హరీష్ రావు రాజీనామా చేసి తన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఈ ప్రశ్నలకు హరీష్ తాజాగా సమాధానమిచ్చారు. తానిప్పటికీ రాజీనామా ఛాలెంజ్ కి కట్టుబడి ఉన్నానని, అయితే తాను చెప్పినట్టుగా కాంగ్రెస్ అన్ని హామీలు అమలు చేయాలన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు 13 హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు హరీష్‌రావు. రైతు రుణమాఫీ సహా, అధికారంలోకి వస్తే 100 రోజుల్లోగా అమలు చేస్తామన్న హామీలన్నిటినీ నెరవేరిస్తే తాను తప్పకుండా రాజీనామా చేస్తానన్నారు హరీష్ రావు. ఆగస్ట్`15లోపు రుణమాఫీ



పూర్తి చేయాలని, దానితోపాటు ఆరు గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.తనకు పదవి ముఖ్యం కాదని, తన పదవి పోయినా ప్రజలకు న్యాయం జరిగితే అదే సంతోషమని అన్నారు హరీష్ రావు.తన ఛాలెంజ్ స్వీకరించి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేస్తే చాలన్నారు. కేవలం రైతు రుణమాఫీపైనే తాను మాట్లాడలేదని, హామీలన్నీ అమలు చేస్తేనే రాజీనామా అని చెప్పానని గుర్తు చేశారు.



## కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జిల్లా సాగు నీటి ప్రాజెక్టు లపైన ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. కొడంగల్ లో ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణం పై పలు సూచనలు చేసారు. ఇక నుంచి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై ప్రతీ నాలుగు వారాలకోసారి రివ్యూ చేస్తానని సీఎం అన్నారు.